## సిలికానాంధ్ర విశేషాలు




అక్టోబర్ 7 వ తేదీ శనివారం మధ్యాహ్నం 1.00 నుంచీ రాత్రి 10.00 వరకూ క్యుపర్టినో లోని ఫ్లింట్ సెంటర్‌లో సిలికానాంధ్ర నిర్వహించే 6వ ఆంధ్ర సాంస్కృతికోత్సవం అత్యంత వైభవంగా జరగబోతోంది. వినూత్నమైన కార్యక్రమాలు అద్భుతంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన నాందీఉత్సవం ఆగస్ట్ 26వ తేదీన సన్నీవేల్ లోని సనాతన ధర్మకేంద్రలో జరిగింది. పలువురు కళాకారులు, సిలికానాంధ్ర అభిమానులు హాజరైన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీఫణి విస్సంరాజు ఆహ్వాన వచనాలు పలుకగా, ఉత్సవం ఛైర్మన్ ప్రఖ్య వంశీ కృష్ణ కార్యక్రమంలోని అంశాలని వివరించారు. తర్వాత ఆసక్తి గలవారందరూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు.




అంతకు ముందు 3 గంటలపాటు చిన్నారులకి వినాయక విగ్రహాల తయారీలో శిక్షణ నిచ్చారు మద్దాలి కార్తీక్. అనేక మంది చిన్నారులు తాము సొంతంగా తయారు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహాలని ఆత్మీయంగా ఇళ్ళకి తీసుకువెళ్ళారు. సిలికానాంధ్ర చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు.